# అడల్ట్స్ ఓన్లీ కథ



# నైన్స్ గై

''ఒంటరిగా ఉన్నారా? కాలక్షేపం కావాలా? కన్సల్టెన్సీ కావాలా? 0123456789కి ఫోన్ చేయండి''

మొబైల్‌లో వచ్చిన సందేశాన్ని పట్టించుకోలేదు వాసు. రోజూ ఇలాంటి సందేశాలు చాలా వస్తూ ఉంటాయి. పట్టించుకోడు.

మర్నాడూ, ఆ తర్వాత మళ్ళీ, మళ్ళీ ఆ మెసేజ్ వస్తూనే ఉంది.

ఒకసారి ప్రక్కనున్న కిరణ్‌తో దాని గురించి చెబితే-

''వావ్! ఎంత అదృష్టం! జేబులో ఐదు వేలు వేసుకొని ఫోన్‌లో చెప్పిన చోటకు వెళ్లరా. అప్పుడు చూడు మజా!'' ఎగిరి గంతేశాడు కిరణ్.

ఆ ఉత్సాహం ఎందుకో అర్థం కాని వాసు ''నువ్వే వెళ్ళు'' అంటూ మొబైల్ అతనికిచ్చాడు.

ఫోన్‌లో మాట్లాడి, వెలిగిపోతూ ''ఈ రాత్రి పదికి ప్రోగ్రాం ఫిక్స్ అయిందిరా'' అన్నాడు కిరణ్. ఏమీ అర్థం కాలేదు వాసుకి.

''నువ్వో తాతయ్యవి! నీకేమీ అర్థం కాదులే. ఈ రాత్రి నేను చెడిపోవడానికి వెళ్తున్నా'' హుషారుగా కన్నుకొట్టాడు కిరణ్.

వాళ్ళిద్దరూ హైదరాబాద్‌లో ఒక ప్రముఖ ఐటి కంపెనీ ఉద్యోగులు. చేతినిండా డబ్బు, కావలసినంత స్వేచ్ఛ ఉన్న వాళ్ళు. కిరణ్‌కి పెళ్ళయింది గాని భార్య పుట్టింటికి వెళ్ళింది. వాసుకి సంబంధాలు చూస్తున్నారు. వచ్చే శుక్రవారమే పెళ్లిచూపులు. ఒంటరిగా చిన్న యింటిలో ఉంటున్నాడు. ఖాళీ సమయాల్లో కిరణ్ యింట్లోనే అతని కాలక్షేపం.

పురుషులు తుమ్మెదల్లాంటి వారు. అన్ని పువ్వుల మీదా వాలుతారు అంటాడు కిరణ్.

ఒక పువ్వుకు ఒకే తుమ్మెద- అనే సిద్ధాంతం వాసుది. ఇద్దరికీ ఎప్పుడూ వాదనే. వాసువి పాత చింత భావాలని ఆఫీసులో అందరూ అతనిని తాతయ్యా అని పిలుస్తారు.

''ఒకనాటి నీతులు యిప్పుడు చెల్లవురా బాబూ! పొగతాగడం, మద్యపానం ఒకప్పుడు తప్పు. ఇప్పుడు ఒప్పు. అలాగే వ్యభిచారం కూడా. ప్రభుత్వ ఎయిడ్స్ ప్రచారం చూడు. నిరోధ్ వాడుతూ వ్యభిచరించమంటోంది'' సుత్తి మొదలుపెడతాడు కిరణ్.


అతడు చెప్పేది నిజమే అనిపిస్తూ ఉంటుంది వాసుకి.

అయినా-

''నువ్వు నీ భార్యకు ద్రోహం చేయడం లేదా? ఆమె కూడా నీకు ద్రోహం చేస్తే తట్టుకోగలవా?'' సూటిగా అడిగాడొకసారి.

''అందుకేనోయ్ పల్లెటూరి మొద్దును పెళ్ళిచేసుకున్నా. మా ఆవిడకు పతియే ప్రత్యక్షదైవం. కావాలంటే సతీ సుమతిలా నన్ను సానివాడకు కూడా మోసుకెళుతుంది'' తేలికగా నవ్వేశాడు కిరణ్.

వాసు మనసు చివుక్కుమంది.



చంప

వాసు అమ్మఒడిలో నీతికథల గోరుముద్దలు తింటూ పెరిగాడు. జుట్టు ఎంత పొడవుండాలి, ఏ బట్టలు వేసుకోవాలి? ఎలా నడుచుకోవాలి? అనేది తండ్రి నిర్దేశించేవాడు. తను మారు మాటాడకుండా పాటించేవాడు. అతనికి తల్లిదండ్రులంటే భయం, భక్తితోపాటు ప్రేమ కూడా. వారిని బాధించే పని చేయలేదు.

ఇప్పుడు మంచి ఉద్యోగం చేస్తూ భాగ్యనగరంలో ఒంటరిగా ఉండడంతో అతనిలో కొత్త ఆలోచనలు తొంగి చూస్తున్నాయి. తల్లిదండ్రులు తనలో నూరిపోసిన భావాలకు భిన్నంగా కనిపిస్తోంది లోకం.

బార్‌లూ, డాన్స్‌లూ మన సంస్కృతి కాదు. పేరుకు బార్ డాన్సర్లేగాని వాళ్ళు చేసేది వ్యభిచారమే అని అతని భావం. కానీ మహారాష్ట్ర ప్రభుత్వం బార్ డాన్స్‌లను నిషేధిస్తే- ఆఫ్ఘనిస్తాన్ తాలిబన్ల మాదిరి ప్రభుత్వం చాదస్తంగా పనిచేస్తోందని, మోరల్ పోలీస్ లాగ వ్యవహరిస్తోందనీ మీడియా దుమ్మెత్తిపోసింది. మాకు ఈ వృత్తి తప్ప మరోటి చేతగాదు, నిషేధాన్ని రద్దు చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటామని బార్ డాన్సర్లు ప్రకటిస్తే మహిళా సంఘాలు మద్దతు తెలిపాయి. ఆ డాన్సర్లే హైదరాబాద్ రిసార్ట్‌లలో వ్యభిచారం చేస్తూ పట్టుబడితే, పోలీసు చర్యని నిరసిస్తూ పత్రికల్లో వ్యాసాలు వచ్చాయి.

సంస్కృతీ పరిరక్షణ జరుగుతోంటే నిరసించడం చోద్యంగానూ, అనైతికంగానూ అనిపించింది వాసుకి. మరో సంఘటన అతనిని మరింత ఆశ్చర్యానికి గురి చేసింది.

నగరాల్లో మంచి ఉద్యోగాలు చేస్తూ ఒంటరిగా ఉంటున్న మహిళల్ని ఒక పత్రిక ఇంటర్వ్యూ చేయగా వివాహానికి పూర్వమే సెక్స్ తప్పుకాదని ఇరవై ఐదు శాతం మంది చెప్పడం! కన్యనే వివాహం చేసుకోవాలని ఏ యువకుడూ ఆశపడనక్కరలేదని ఒక చెన్నై నటి తన అభిప్రాయాన్ని ప్రకటించడం!

సహజంగానే చెన్నైలో కొందరు మహిళలు చీపుళ్ళూ, గరిటెలతో నిరసన తెలపగా కొందరు లాయర్లు ఆ నటిపై కేసులు కూడా పెట్టారు. అయితే ఈ నిరసనలూ, కేసులూ రాజకీయ ప్రేరితం. ఇలాంటి కేసులు కోర్టుల్లో నిలబడవని విజ్ఞులు విమర్శిస్తూ నటిని సమర్థించడం వాసుని దిగ్భ్రాంతి పరిచింది.

అమ్మా, నాన్నల ప్రవచనాలకూ వాస్తవ పరిస్థితులకూ వున్న వ్యత్యాసం అతనిని కలవరపరిచింది. తాగుబోతులూ, వ్యభిచారులూ తమ గుట్టు కాపాడుకోడానికి తాపత్రయ పడతారని వాసు అభిప్రాయం. కానీ వాటిని ఘనకార్యాల్లాగా చాటుకోవడం చూస్తూనే ఉన్నాడు.

''అందుకే నిన్ను తాతయ్యా అని పిలుస్తున్నారందరూ. కళ్ళు తెరచి చూస్తే లోకం ఎంత మారిపోయిందో తెలుస్తుంది. తెలియకపోతే ఈ రాత్రి నాతో రా! చూసి నేర్చుకో'' కన్నుకొట్టాడు కిరణ్. నమస్కారం పెట్టేసి నవ్వేశాడు వాసు.

మర్నాడుదయమే వాసు యింటికి వచ్చి పడిన కిరణ్ గత రాత్రి అనుభవాన్ని గొప్పగా డప్పువేయడమే కాదు మొబైల్‌లో రహస్యంగా చిత్రీకరించుకున్న మూడు ముక్కలు చూపించాడు. వాసు తల తిరిగిపోయింది. కిరణ్ యింకా వాగుతూనే ఉన్నాడు.

''ఇలాంటి అమ్మాయిల్ని చూసి బరితెగించారని సమాజం ఆడిపోసుకుంటుంది గానీ వావ్, వాళ్ళ వద్ద దొరికేదే రియల్ ఎంజాయ్‌మెంట్! ఐదు వేలు పోతే పోయిందిగాని వావ్! ఏం సుఖం! ఏం మజా! మన ఫ్యామిలీ ఆడాళ్ళుత్తి ముద్దపప్పులేరా!''

అతగాడు చెబుతోంటే వాసుకు కంపరంగా ఉంది. సెలవురోజు కావడం వల్ల ఒక పట్టాన వదిలేట్టు లేడు. పొమ్మంటే బాగుండదు. బకెట్‌లో నీళ్ళు పట్టి, వాషింగ్ పౌడర్ వేసి, మాసిన బట్టలు తెచ్చుకొని మడతలు విప్పుతూ, జేబులు చెక్ చేస్తూ కూర్చున్నాడు వాసు. సీన్ అర్థం అయింది కిరణ్‌కి. వెళ్ళడానికి లేస్తూ చివరి మాటగా-

''ఆ అమ్మాయి ఈ రాత్రి కూడా ఆ హోటల్‌లోనే ఉంటుంది. ఒక పట్టు పడతావా? జన్మ చరితార్థం అవుతుంది! మామూలు బార్ డాన్సర్ కాదు. ఒక యూత్ సినిమాలో ఐటం డాన్స్ చేసి యువతరాన్ని కిర్రెక్కించిన వర్ధమాన తార! అందుకే అంత రేటు'' అన్నాడు కిరణ్.

''నువ్వే వెళ్ళు'' ముక్తసరిగా అన్నాడు వాసు.

''ఆరిపోతాం! ఈ రాత్రి చౌకబేరం చూసుకుంటాలే'' నవ్వుతూ వెళ్ళిపోయాడు కిరణ్.

బట్టలు ఉతుక్కుంటున్నంతసేపూ ఆలోచిస్తూనే ఉన్నాడు వాసు.

చిన్నప్పటి నుంచి కట్టుదిట్టాల్లో పెరిగాడు. ఒక్కసారీ తప్పటడుగు వేయలేదు. అందరూ తనలాగే ఉంటారనీ, అదే న్యాయం అనీ భావించాడు. కానీ చూడబోతే ప్రపంచం మారిపోయినట్టుంది. అబ్బాయిలు సరే, అమ్మాయిలు కూడా హద్దు మీరుతున్నారు. కట్టుబాట్లు పట్టించుకోవడం లేదు.

వారం రోజుల క్రితం తమ ఆఫీసులోనే పనిచేస్తున్న ఒక అమ్మాయి ''బోర్‌కొట్టి చస్తున్నా. ఈ రాత్రి లాడ్జికి పోదామా?'' అని అడిగేసింది పచ్చిగా. తను నమస్కారం పెట్టేస్తే ఎగాదిగా చూసి

## లేటెస్ట్ ట్రెండ్

**తారలు నవ్వితే ముత్యాలు రాలిపోతున్నాయా అన్నట్టుంది. అందుకు కారణం వారి గ్లామర్. 'సినిమాల్లో చూపించినట్టు మేం ఎప్పుడూ అందాన్ని కాపాడుకుంటూ ఉండాలి. ఎందుకంటే మాది గ్లామర్ ప్రపంచం కదా. ఎప్పుడైనా కాస్త ఫిజిక్ మారితే మా పని గోవిందా అయిపోతుంది. అందుకే ఎప్పటికప్పుడు మేం లేటెస్ట్ ట్రెండ్స్‌ని ఫాలో అవుతూ ఉంటాం' అంటోంది అందాలతార బిపాషాబసు. మునుపటితో పోలిస్తే ఇప్పుడీ భామ లేటెస్ట్ ట్రెండ్‌ని బాగా పట్టేసినట్టుంది.**



''నువ్వు ఆడా, మగా కాని మూడో టైపా?'' అని అడిగేసింది రకీమని. ఆ రాత్రంతా చాలా బాధ పడ్డాడు తను. ఆ సంఘటన తలచుకుంటే ఇప్పటికీ బాధగానే ఉంది. తనూ వాళ్ళలాగా చెడిపోవాలనిపిస్తోంది.

అంతలో మొబైల్ సందేశం ''ఒంటరిగా వున్నారా? కాలక్షేపం కావాలా? ***9876543210*** ని కాంటాక్ట్ చేయండి''

అతని ప్రమేయం లేకుండానే వేలు ఆ నంబర్లు నొక్కింది. అటునుంచి తియ్యని స్వరం ''నేను హోటల్ స్టింగ్, రూం నంబర్ నూట పదహారులో ఉన్నాను. రాత్రి తొమ్మిదికి విందుకు రాగలరా?''

ఇది కిరణ్ చెప్పిన భాగోతమే. ఆ అమ్మాయి కాకపోవచ్చు అని గ్రహించగానే ఒక్కసారిగా గుండె ఝల్లుమని, నరాలు హోరెత్తిపోయి గొంతు తడారిపోయింది. ''విందుకా, పొందుకా?'' అని అడిగే ధైర్యం లేకపోయింది. రాత్రి అక్కడికి వెళ్ళాలి. వద్దు.. వెళ్ళాలి..వద్దు..వెళ్ళాలి..ఏ విషయమూ తేల్చుకోలేక అంతులేని గుంజాటన.

★ ★ ★

తన గుండె చప్పుడు తనకే వినిపిస్తూండగా ఒక చేతితో గుండెను అదుముకుంటూ తడబడే అడుగులతో గదిని సమీపించి భయం, భయంగా తలుపు నెట్టాడు వాసు. లోపల బోల్టు పెట్టలేదు కాబోలు వెంటనే తెరుచుకుంది. దొంగపిల్లిలాగా గదిలో అడుగు పెట్టాడు.

ఎదురుగా మంచం మీద-

ఆకాశం నుంచి తెగి పడిన చవితినాటి చంద్రవంక లాగ గుమ్మం వైపు తిరిగి పడుకుని ఉందామె. ఆమె కళ్ళు తెరవక ముందే అక్కడ నుంచి పారిపోవాలనిపించిందతనికి. కానీ వెంటనే కళ్ళు తెరిచి కూర్చుంటూ ''రండి, రండి'' ఆహ్వానించిందామె.

ఇంక అతనికి తప్పలేదు. అడుగులో అడుగు వేసుకుంటూ వెళ్ళి మంచం ప్రక్కన కుర్చీలో కూర్చున్నాడు. నైటీలో మత్తుగా మాధుర్యం వెదజల్లుతూ ఉన్నదామె. దృష్టి మరల్చుకున్నా అతని గుండె దడ తగ్గలేదు.

మృదువుగా నవ్వుతూ అతని భుజం మీద చెయ్యి వేసి ''మీకు కొత్త కాబోలు, భయపడకండి. కన్సల్టెన్సీకి నేనున్నానుగా'' మెత్తగా అంది.

★ ★ ★

శోభనం గది. ఏసీ చల్లదనం, పూలపాన్పు, అగరొత్తుల సువాసన, స్వీట్లు, ఫ్రూట్లు-సరంజామా అంతా మామూలే. అదనంగా ఒక ప్రక్క కంప్యూటర్! నవీన కంప్యూటర్ ఇంజినీర్ మరి! పూలపాన్పు మీద మహావిష్ణువు లాగ నడుంవాల్చి గుమ్మం వైపే దృష్టినిలిపి తన జీవితంలోకి ప్రవేశించబోయే నవీన కోసం ఎదురుచూస్తున్నాడు వాసు.

నవ వధువు చేతిలో పాల్గ్లాసుతో తడబడే అడుగులతో గదిలో ప్రవేశించి తల వంచుకొని, సిగ్గుల మొగ్గలా గుమ్మం వద్దనే నిలబడిపోయే దృశ్యం ఎన్నో సినిమాల్లో చూసిన వాసు యిప్పుడు నిజ జీవితంలో చూడబోతున్నాడు.

తలుపు తెరుచుకున్న చిరునవ్వడి. మహిళల నవ్వుల జడి. నవీన గదిలో అడుగు పెట్టడం, తలుపు మూసుకోవడం... అన్నీ ఒకే క్షణంలో.

వాసు ఆశ్చర్యపోయాడు. ఆమె చేతిలో పాల గ్లాసు లేదు! ఆమె సిగ్గుల మొగ్గలా ముడుచుకపోనూ లేదు. కొద్దిగా తలవాల్చి ఆహ్వానం కోసం ఎదురుచూస్తున్నట్టు నిలుచుంది.

మొదటి రాత్రి గురించి ఎన్నో ప్లాన్స్, రిహార్సల్స్ వేసుకున్న వాసుకి సమయానికొక్కటీ స్ఫురించ లేదు! మంచం మీద నుంచి నెమ్మదిగా లేచి రెండడుగులు వేసి కష్టపడి గొంతు పెగల్చుకొని ''నా హృదయంలోకి..నా జీవితంలోకి స్వాగతం'' అన్నాడు.

ఆమె తల ఎత్తి థాంక్యూ అన్నట్లు పెదవులు కదల్చి చిరునవ్వు చిందించింది.

ఆ చిరునవ్వు ప్రవహించే వెన్నెల లాగ అతని హృదయాన్ని తాకి పులకింపజేయగా తర్వాత స్టెప్ ఏమిటో తెలియనట్లు ఆమెనే చూస్తూ ఉండిపోయాడు.

పెళ్ళిచూపుల్లో సరిగా గమనించలేదు గాని ఆమె అద్భుత సౌందర్యరాశి. నీలాల జల పాతం లాంటి కురులు. నిండు చందమామ లాంటి ముఖం. చందమామ లోని మచ్చలాగ అందమైన స్టిక్కర్‌బొట్టు. ఆ ముఖ చందమామలోనే మళ్ళీ బోలెడు చందమామలు!

బుల్లి నీలి చందమామల్లాగ మిలమిల మెరుస్తున్న కనుపాపలు. ఆపైన నల్లని చంద్రరేఖల్లా కను



## ప్రముఖపాత్ర

**తారల చిత్రాల గురించి ఎప్పుడూ ఆసక్తిగానే ఉంటుంది. పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ కొత్త చిత్రం బంగారం గురించే ఇండస్ట్రీ అంతా చర్చించుకుంటున్నారు. కొత్త సబ్జెక్ట్‌తో జనం ముందుకి వస్తున్న పవన్‌కళ్యాణ్ సరసన రీమాసేన్, మీరాచోప్రా నటిస్తున్నారు. ధరణి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, ఆదిత్య మ్యూజిక్ వారు ఈ సినిమాకి సంబంధించిన ఆడియో హక్కుల్ని చేజిక్కుంచుకున్నారు. ఈ ఇరవైనాలుగు క్యారెట్ల బంగారం సినీ మార్కెట్‌లో ఎలాంటి విలువని పొందుతుందో చూద్దాం.**

బొమలు. ఆ పెదవులు.. అవి కూడా చంద్రరేఖలే. తేనె సముద్రంలోంచి తేలిన చంద్రరేఖలు! సప్తమి నాటి చంద్రరేఖ లాగ కింద పెదవి కాస్త లావుగా ఉంటే చవితినాటి చంద్రరేఖలాగ పై పెదవి రేఖా మాత్రం. ఆ పెదవి చివర నల్లనక్షత్రం లాగ పుట్టుమచ్చ.

వావ్! ఎంత అందం!

వాసుకి తమకంగా ఉంది. ఆమెను బిగి కౌగిట బంధించి చుంబించాలని ఆత్రంగా ఉంది. కానీ ధైర్యం చాలలేదు. భుజం మీద చెయ్యి వెయ్యాలనిపించినా ఆ పనీ చేయలేకపోయాడు.

''పాలగ్లాసు పాత పద్ధతి కదాని వద్దన్నాను. వేడి వేడిగా కాఫీ, టీ, బోర్నవీటా.. ఏం కావాలి?'' కంప్యూటర్ ప్రక్కనే ఉన్న ఫ్లాస్క్‌ల వైపు చూస్తూ మృదువుగా అడిగి అక్కడికి వెళ్ళింది. ఆమె వెనకనే వెళ్ళి ''అవేమీ వద్దు. అమృతం కావాలి'' అన్నాడు ధైర్యం కూడదీసుకొని.

ఆశ్చర్యంగా ఆమె వెనక్కి తిరిగింది. ఎక్కడ లేని ధైర్యం వచ్చేసింది కాబోలు. ఆమె నడుం చుట్టూ చెయ్యి వేసి దగ్గరగా లాక్కున్నాడు.

''ఆత్రంగా ఉందా?'' వెన్నెల వెదజల్లుతూ కొంటెగా అడిగింది. తర్వాత సున్నితంగా నడుం పట్టు విడిపించుకొని కంప్యూటర్ ఎదుట వున్న కుర్చీలో కూర్చుంటూ ఫ్లాస్క్‌లోని టీ రెండు కప్పుల్లో పోసి అతనికొక కప్పు యిచ్చి ''కాసేపు కబుర్లు చెప్పుకుందాం'' అంది.

గదిలో దూరగానే మంచం మీదకు ఎగబడడం మంచిది కాదు. కాసేపు వినోదంగా, కాసేపు సెక్సీగా కబుర్లు చెప్పుకోవాలని పత్రికల్లో చదివిన వాసు ఏం మాట్లాడాలో ఆలోచిస్తూ ఆమె ప్రక్కనే మరో కుర్చీలో కూర్చున్నాడు.

''కన్యనే వివాహం చేసుకోవాలని ఏ యువకుడూ ఆశపడరాదని ఒక నటి చెప్పింది. మీరేమంటారు?'' ఆమే సంభాషణ ప్రారంభించింది.


కాసేపు ఆలోచించి ''ఈమధ్య యూత్ ఆలోచనల్లో విపరీత పోకడలు కనిపిస్తున్నాయి. వివాహం అయేవరకూ యువత పవిత్రంగానే ఉండాలని భావిస్తాను'' అన్నాడు.

కిలకిలా నవ్వుతూ కంప్యూటర్ ఆన్ చేసి ''అయితే యిదేమిటీ?'' అడిగిందామె.

కంప్యూటర్‌లో కనిపించిన దృశ్యం చూసి ప్రక్కనే బాంబ్ పడినట్టు అదిరిపోయాడు వాసు. హోటల్ గదిలో తన నిర్వాకానికి సంబంధించిన దృశ్యం అది! ఎవరు చిత్రీకరించారు? నవీనకు ఎవరు పంపారు? ఇదంతా ఏదో కుట్ర! గజగజ ఒణికిపోయాడు.

## భేషజాలకి దూరం

**లేని పోని భేషజాలకు పోవడం వల్ల కాసేపు ఇగో సంతృప్తిపడినా ఆ తర్వాత మాత్రం అంతగా ప్రయోజనం ఉండదు. ఎప్పుడూ జోవియల్‌గా ఉంటూ అందర్నీ ఆకట్టుకునే తార రాణీముఖర్జీ. 'జీవితంలో మనం ఏం సాధించినా మన మనస్సు మాత్రం ఎప్పుడూ ప్రశాంతంగా ఉండాలి. చెదరని చిరునవ్వు మనకి తరగని ఆస్తిలాంటిది' అంటోంది రాణీముఖర్జీ. అవసరానికి తగ్గట్టుగా ఆమె మాట్లాడుతుంటుంది. ఎక్కువ మాట్లాడడం, తనకి సంబంధం లేని సంగతుల్ని ప్రస్తావించడం తనకిష్టం లేదంటోంది రాణీముఖర్జీ.**



''ఆ దృశ్యంలో వున్నది నేను కాదు. ఎవరి శరీరానికో నా ముఖాన్ని తగిలించిన ట్రిక్ వర్క్ అంటారా?'' అడిగింది నవీన. ''అలా అనను. ఆ దృశ్యంలో వున్నది నేనే'' అంటూ ఉండగానే అతనికి కన్నీళ్ళు తిరిగాయి.

''ఎందుకా కన్నీరు? తప్పు చేసినందుకు పశ్చాత్తాపమా?''

''నేనే తప్పు చేయలేదు మేడమ్! పరిస్థితులు, స్నేహితుల ప్రభావం వల్ల నేను కాస్త చలించి హోటల్ గదిలో ఆమెను కలిసిన మాట నిజమే. కానీ అప్పుడు నాకు నా తల్లిదండ్రులు జ్ఞాపకం వచ్చారు. వాళ్ళు నాలో పెంచి పోషించిన సంస్కృతి నన్ను తప్పు చేయనీయలేదు. ఎవరు చేశారోగానీ నేనా గదిలో వుండిన పూర్తి సమయాన్ని చిత్రీకరించకుండా కొంత భాగమే మీకు పంపి అపార్ధం కలిగించారు. ఆమె సమయం వృధా చేసినందుకు రెండు వేలు యిచ్చి బయట పడ్డాను. ఆమెను తాకనైనా లేదు. మీరు నమ్మినా, నమ్మకపోయినా జరిగిన నిజం యిదే. నా నిజాయితీని ఎవరు శంకించినా నాకు కన్నీళ్ళు వస్తాయి. మొదటి రాత్రే అనుమానంతో మన జీవితం ప్రారంభమవడం బాధగా ఉంది. ప్లీజ్, నన్ను నమ్మండి. నేనే తప్పు చేయలేదు'' దీనంగా అన్నాడు.

ఆమె కుర్చీలోంచి లేచింది. అతడూ లేచాడు. టేబుల్ మీదున్న హేండ్ బ్యాగ్‌లోంచి రెండు వేలు తీసియిచ్చింది. ఆశ్చర్యంగా చూశాడు.

''నన్ను మేడమ్, మీరు- అనకండి. నేను మీ భార్యను. హోటల్‌లో మీరు కలిసింది నా ఫ్రెండ్‌నే! చేతినిండా డబ్బున్న ఒంటరి యువకుని ఎంతవరకు నమ్మాలో నిర్ధారించుకోవడానికి రిస్క్ తీసుకుని మీకు చిన్న టెస్ట్ పెట్టింది నా ఫ్రెండ్. మీరే గెలిచారు'' అంటూ అతనికి హత్తుకుపోయి పెదవులతో అతని కన్నీళ్ళు తుడిచింది- నవీన.

తర్వాత తమకంగా చెంపల మీద, మెడమీద ముద్దులు కురిపించి చెవిలో గుసగుసగా 'యూ ఆర్ ఎ నైస్ గయ్' అంది.

అతని రక్తం మరిగిపోయి కాంక్ష అగ్నిపర్వతం లాగ రగుల్కొంది. రెండు అరచేతులతో ఆమె రెండు చెక్కిళ్ళనూ అదిమిపెట్టి మధువులూరే ఆమె పెదవుల్ని తన పెదవులతో బంధించి తనివి తీరా అధరామృతం సేవించాడు. తర్వాత ఒక చేతితో ఆమె నడుముని, రెండో చేతితో వీపుని చుట్టబెట్టి తనకు దగ్గరగా యింకా దగ్గరగా ఆమెను లాక్కున్నాడు. ఎముకలు విరిగిపోతున్నట్టుగా అనిపించినా హాయిగా ఉందామెకు. ''భార్య పవిత్రంగా ఉండాలని ప్రతి మగాడూ కోరుకుంటాడు. రాబోయే భార్యకోసం పవిత్రంగా ఉండాలనుకున్న మీరు నిజంగా నైస్ గై'' అంది పవశంగా కౌగిలిలో నలిగిపోతూ.

☆